

# యేటిగట్టున



## శ్రీ శివరామం

ఒడు దుడుకుగా విసరుతూన్న కృష్ణమీది గాలి ఆమె మేలిముసుగు నొత్తిగించితే సవరించుకోవడం కూడా ఎరుగదు బీబీ. తన ఎర్రబారిన చెక్కులవంక చెమ్మగిల్లిన 'కన్నులలోకి జాలిగా చూస్తూన్న హుస్సేన్ సాహేబునైనా గమనించలేదామె. దురాశాపరుని కోరికలమల్లే ఎడతెగకుండా తోసుకువచ్చే ఆ యేటి కెరటాలని చీల్చుతూన్న చూపులతో కదలకుండా అలాగే కూర్చున్నది.

చల్లని గాలికోసం తోవదారిని తాను పోతూన్న హుస్సేన్ ఆమెను చూచి ఆగాడు. ఆమె ఏదో అంతులేని ఆవేదనలో కొట్టుకుపోతూన్నమాట వాస్తవం. ఎందుకంతబాధ? అతనికేమీ అర్థం కాలేదు. తాను ఏవిధంగానైనా తోడుపడగలడా? ఆలోచనతో నాలుగడుగులు ముందుకువేశాడు. పోనీ సంగతి తెలుసుకుందామా అనుకుని వెనక్కి తిరిగాడు; కాని ఒంటరిగాఉన్న అపరిచితను పలకరిస్తే ఏమనుకుంటుందో!

హుస్సేన్ సాహేబుది ఫక్త్ పల్లెటూరి వ్యవహారం అంతాను. కంచుకాగడాలు వెలిగించి వెతికినా మెదడనేది కనుపించదు; లోకానుభవం అసలే లేదు. ఉన్నవల్లా మెత్తని గుండె, చెప్పలేనంత బిడియం, భుక్తికి లోటులేకుండా పిత్రార్జితం బాపతు పైసా. ఎట్టి దుర్వ్యసనాలు లేకుండా ఆ పల్లెటూరిలో ప్రశాంతంగా జీవనం చేస్తున్నాడతను. బెజవాడలో మాష్టారు ఏపాటో సొమ్ము బాకీ ఉంటే వసూలుచేసుకు పోదామని వచ్చాడు. అట్టి పట్టణాల్లో మగవాళ్లని మాయచేసి, వీలయినంతవరకు గుంజుకుని వదిలే వింత స్త్రీలుంటారని విన్నాడు. కాని తానా అట్టివారి వలల్లో చిక్కుకునేది!!

ఆ మహాపట్టణంలో వీధులవెంట పోతూ ఒయ్యారాలు ఒలికించేవారు, ఇళ్లముంగిళ్ల జడలల్లుకుంటూ నవ్వులు కురిపించేవారు, తలుపుల పొదిగిళ్ళ నిలబడి ఓరచూపులు మెరపించేవారు, — ఎందరినో యువతుల్ని చూచాడు హుస్సేన్; ఎట్టి వికారం పొందకుండా తప్పించుకు తిరిగాడు,



మాష్టారువద్ద సొమ్ము వసూలు చేసుకుని రాత్రి బండికి తన ఊరు ప్రయాణం కట్టేడు. సాయంకాలం కృష్ణఒడ్డున షికార్ వెళ్ళినప్పుడు బీబీని చూచాడు. ఆమె ఊపిరిసాగిన చోటల్లా ఏదో బాధ అలుముకున్నట్టు తోచింది హుస్సేన్‌కి. ఒక్క అడుగైనా ముందుకి పడలేదతనికి.

ఏటిలోతునే చూస్తూన్న ఆమె ఒక్కొక్కసారి నిట్టూర్చేది. పొర్లుకు వచ్చే కన్నీరు తుడుచుకునేది. మేలిముసుగు సవరించుకుని, లేవబోయి, ఒక పెద్ద కేకపెట్టి, నేలపై ఒరిగిపోయింది.

హుస్సేన్‌కి ఆలోచన కవకాశంలేదు. ఒక్క అంగలో ఆమెప్రక్క ఉరికాడు. బీబీ ఒడలు తెలియక పడిఉన్నది. సాయంకోసం నలువంకలా చూచాడు. దగ్గరలో ఎవరూ లేరు. ఏటినీటిలో తన చేతిరుమాలు తడిపి ఆమె నుదుటిమీద, కళ్ళమీద జల్లాడు. కొంతసేపటికి ఆమె నెమ్మదిగా కన్నులు తెరచింది. ఒక్కక్షణం ఆగి లేచి కూర్చుంది. హుస్సేన్ దూరంగా జరిగి, నేలవంక చూస్తూ "ఒంట్లో ఎలాఉన్నదిప్పుడు?" అని అడిగాడు. "చాలా నీరసంగా ఉన్నది" అన్నదామె అరమోడ్పు కన్నులతో. "రోడ్డువరకు నడవగలరా? అక్కడ ఏదో బండి కుదుర్చుకొని ఇంటికి వెళ్ళవచ్చును" అన్నాడు హుస్సేన్. ఆమె లేవబోయి తూలిపడిపోతూంటే హుస్సేన్ ఆమెను పట్టుకుని తన బలమైన భుజాల మీద ఆననిచ్చి రోడ్డువరకు తీసుకువచ్చాడు. ఒకబండిని కేకవేసి, ఆమెను బండిలో కూర్చోపెట్టి, ఆమె చెప్పేచోటుకి తీసుకువెళ్ళమని బండివానికి బాడుగ ఇస్తూంటే, బీబీ పెదవిసందుల సన్న నవ్వు ఊగిస్తూ "మీ మేలు మరవలేను; నన్ను మా యింటివరకూ దిగబెట్టరా?" అంది. హుస్సేన్ సంశయిస్తూ వీలులే

దన్నాడు. కాని దైన్యం కూరుకున్న, ప్రాధేయత కొసరుతూన్న ఆమె కళ్ళవంక చూచి, మారు మాటాడక ఆమెతో బండిలో కూర్చున్నాడు.

"నే నిలా శోకించడానికి, మూర్ఛపోవడానికి మీరు వింతపడవచ్చు. కాని నేను లోకంలో బ్రతకడం దుఃఖంకోసమే! సుఖమనేది స్వప్నాల్లోకూడా నాకులేదు." ఆమె ఏకధారగా కన్నీరు విడుస్తూ అతనివంక చూచి అన్నది. ఏమనడానికి తోచక, హుస్సేన్ కుదుపుతూ వెనక్కి వ్రాకే రోడ్డువంక చూస్తూ కూర్చున్నాడు. బీబీ తనకథ సాగించింది.

అప్పుడు ఆయన రిజిస్ట్రారుగా పనిచేస్తున్నారు, వారి విశాలమైన హృదయంలో ఈ దీనురాలికి చోటుదొరికింది. నన్ను వివాహం చేసుకుంటానని వారు పంపినవార్త ఒక వరంలాగ వినుపించింది నేను బ్రహ్మానంద పడ్డాను, ఎన్నో తీయని తలంపులతో, కొసరే కోరికలతో వారం రోజులు క్షణంలాగా గడిచిపోయెను. ఇంక రెండురోజులుంది మావివాహం. వారు యేటిలో యీదుతూండగా, తనపొట్ట పెట్టుకుంది కృష్ణ. స్వర్గంనుండి నరకాని కొక్కటే త్రోవ నాకది ...నాడుమొదలు ఆ యేటిగట్టున, ఆ చోట, కొంతసేపుండి, మరి కనబడనివారి రూపు ధ్యానించుకోవడం నాకు నిత్యవిధి..."

బీబీ యింటిముందు బండి నిలిచింది. హుస్సేన్ బండివానికి అద్దెయిచ్చి పంపేవరకు అలా నిలబడే ఉన్నది బీబీ. హుస్సేన్ వెనక్కిమళ్ళే ప్రయత్నం చూసి, "చినుకులు పడుతున్నవి; తడుస్తారు. ఈ జల్లు తగ్గేవరకు లోపలికి వచ్చి కూర్చోమని నా ప్రార్థన. ఇంత సాయంచేసిన వారికి ఒకకప్పు టీ యైనా ఇయ్యకుండా సాగనంపడం నాకు ధర్మమా?" అంటూ బీబి చురుకుగా ముందునడిచి, తలుపు తెరచింది. జంకుతూ జంకుతూ హుస్సేన్ ఆమె వెంబడి లోనికి వెళ్ళాడు.

హుస్సేన్ ఆమె పడకగదిలో గోడలమీద పటాలవంక చూసూంటే వెలిగించిన అగరువత్తులు తీసుకువచ్చింది బీబీ. "నిలబడే ఉన్నారే? కూర్చోండి" అన్నది.

"కూర్చోడానికి తీరికలేదు. నే నీరాత్రిబండికి ఊరికి వెళ్ళితీరాలి. అప్పుడే ఏడుదాటిందే!"

"అయితేనేం! బండి కింకా టైముందిగా! టీ అవుతోంది." గత్యంతరం లేక హుస్సేన్ ఒక కుర్చీలో కూలబడ్డాడు.

"చూడండి! టాజ్ మహల్. ఆ చక్రవర్తి హృదయం ఎంత అమూల్యమైంది! అతని వలపు భార్య గోరీనే అలుముకొని కలకాలం ఉండిపోయింది......ప్రేమించడం, ప్రేమింపబడడం అనేవి ఎట్టిమంచి కలలూ!'' అన్నదామె పరధ్యానంగా. హుస్సేన్ ఊఁకొట్టి ఒకసారి తలఊపి ఊరుకున్నాడు. బీబీ మసక మసకల నవ్వుతో అతని మొగంలోకి చూచి, ''మీకు వివాహం ఐనదా?'' అని అడిగింది. హుస్సేన్ లేచి 'లేదు ...కాని అప్పుడే ఎనిమిది కావచ్చింది. నేను రైలుకి వెళ్లితీరాలి – మరి ..' అంటూంటే బీబి కూడా లేచి, ''ఇదిగో, టీ తీసుకు వస్తున్నా. ఒక్కనిముషం" అని, గ్రామఫోన్‌కి కీ యిచ్చి ఒకప్లేటు పెట్టి చక్కాపోయింది. హుస్సేన్‌కి మతిపోయినట్లయింది. అర్ధనగ్నమైన చిత్రపటాలు; కోరికలురేసే వలపు పాటలు; మైకమూ

కల్పించే ధూపవాసనలు; అతని మనస్సు ఎక్కడకో ఊగిపోతోంది. కాలాన్నికూడా గణించకుండా అలాగే నిలబడి పోయాడు.

రెండు పళ్లాలతో ఫలహారాలు తీసుకు వచ్చింది బీబీ. ఇప్పుడామె శోకమూర్తి కాదు. చక్కగా సింగారించుకుంది. ఆమె కళ్ళల్లోనే కాదు, ఒళ్ళంతా, సిగ్గూ మోహం తొణుకుతూన్నాయి. హుస్సేన్ గుడ్డివాడై పోయినాడు. సన్నగా పాడుకుంటూ ఆమె ఫలహారాల పళ్లాలు బల్లమీద ఉంచి, టీ తేవడానికి గుమ్మంవరకు వెళ్ళి, వెనుదిరిగి ఒక్క కోరనవ్వు విరిగించింది. మరుక్షణాన్ని హుస్సేన్ వేడి వేడి బిగువు కౌగిలింతలో కరిగిపోయింది.

పురుషుడికి విసుగెక్కువ; స్త్రీ యెడల మరీను, పదిహేను రోజులకే హుస్సేన్‌కి ఇంటిమీద ధ్యానం పారింది. దగ్గరఉన్న సొమ్ముకూడా ఆఖరయింది. ఇంక ఆ మహాపట్నంలో గడియకూడా ఉండడం దుర్భరమని పించింది హుస్సేన్‌కి. తన యూరు ప్రయాణ మయ్యాడు. ఇంకా కొన్నాళ్ళపాటు ఉండమని బీబీ బలవంతం చేసింది కాని ఏవేవో సమాధానాలు చెప్పి బయట పడ్డాడు హుస్సేన్. మాష్టారువద్ద రైలుఖర్చుకి పైసా బదులుచేసి ఇంటికి చేరుకున్నాడు.

ఈ రెండేళ్ళలోను ఒక్కసారికూడా ఆనాటి కథ ముఖ్య స్నేహితులకి కూడా చెప్పలేదు హుసేన్. తా నిదివరలో తెలిసిన ఒక అయినింటి పిల్లని చూసి పెళ్లిచేసుకున్నాడు. కొత్త


చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును శగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గొనో కిల్లర్ (రిజిస్టర్డు)

కృత్రిమములకు జాగ్రత్త "కోడి మార్కు"ను చూసి కొనుడు

ఈ ఔషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగనియెడలను, యింజక్షనులవలనను, వాక్సినులవలనను గూడ లాభములేక పోయినయెడల, కడపటి ప్రయత్నముగా మా గొనోకిల్లరునుగూడ పుచ్చుకొని చూడుడు. మూత్రము ఝూరీగా వెడలును. మూత్రము పోవుచున్నపుడు కలుగు మంట తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. మూత్రము బొట్టుగా పడుట, మేహరోగమువలన మూత్రద్వారము నుండి పోవు తెలుపు, మూత్రద్వారముయొక్క వాపు, నరముల జబ్బు మున్నగు వ్యాధులన్నియును స్త్రీలకును పురుషులకునుగూడ గొనోకిల్లరువలన కుదురును. ఖరీదు 50-మాత్రలుగల సీసా రు. 3—0—0. కృత్రిమములు చూచి భ్రమజెందవలదు.

మా పుంజామార్కు గమనింపుడు. వి. పి. చార్జీ ప్రత్యేకము. అడ్రెసు:—డాక్టరు డి. యన్. జస్సాని

Dr. D. N. JASANI, Girgaum Back Road, Bombay 4 గిర్‌గామ్ వెనుకరోడ్డు, బొంబాయి 4

Madras Agents:—DADHA & CO., Naimappa Naick St., P. T., Madras


సంసారపు గొడవల్లో ఆ అధ్యాయమే మరచిపోయినాడు. ఏదో పనిమీద బెజవాడ వెళ్లి, సాయంకాలం యేటిగట్టున షికారు బయలుదేరినా ఆ విషయం జ్ఞాపకానికి రాలే దతనికి.

కాని ఆ మసకసంజలో ఒక వయస్సుమళ్లిన ఆసామీని అనుకుని ఒక మేలిముసుగు పడుచు తనవంకకే రావడంచూసి, వెనకటి తన అనుభవం స్మరణకు తెచ్చుకున్నాడు; అలాగే నిలబడి చూస్తున్నాడు. వారు తన ప్రక్కనుంచి పోతూండగా కించిత్తు సడలిన ఆమె మేలిముసుగువల్ల హుస్సేన్ ఆమెను పోల్చుకున్నాడు; ఆనాటి బీబీయే! అదే శోకమూర్తి! నిలబడినచోటుకి అలాగే పాతుకుపోయాడు హుస్సేన్. ఆమె ఆతని పోల్చుకోనట్టుగానే ముందుకు సాగింది.

హుస్సేన్ మాటలేకుండా ప్రొద్దుతిరుగుడు పువ్వు మల్లే ఆమెవంకనే చూస్తూన్నాడు. బీబీ నాలు గడుగులు వేశాక వెనక్కి తిరిగి, హుస్సేన్ వంక ఒక చిన్న వెంకినవ్వు ప్రాకించి, ఒక సన్న కన్నుగీటు దూకించి, అటు తిరిగిపోయింది.


ఆ ముసిలీముసలని ఆసామీ రోడ్డుమీద పోతూన్న బండిని కేకవెయ్యడం, బీబీ అతి నీరసంగా అందులో కూర్చోవడం, తటపటాయించి ఆయన కూడా అందులోనే ఆసీనుడు కావడం, టకటక మంటూ బండి కదిలిపోవడం, – అన్నీ ఒకకలలా గయాయి, అలాగే నిలబడి వెర్రిగా చూస్తూవున్న హుస్సేన్ సాహేబు గారికి.

---




*Madras Agents:—* **C. J. Sheth**

రూ. 2-8-0 లకు మూడు గడియారాలు
మరి బహుమానాలు




సుగంధ పరిమళ ద్రవ్యాలకు రాజని పేరెన్నిక గన్నది ఆటో దిల్ కుష్ ఒకే దఫా రూ. 2-8-0 లకు 10 సీసాల ఆటో దిల్ కుష్‌ను, లేకపోతే 10 డబ్బీల తామరమందును కొన్నవారికి ఒక బంగారు గిల్టు డమ్మీ చేతి గడియారము, గట్టి యంత్రములతో అమర్చబడిన ఒక జర్మను "బి" టైంపీసు (5 సంవత్సరములు గ్యారంటీ ఇవ్వబడినది. ఒకదఫా బిగమిస్తే 36 గంటలకాలం గంట చూపిస్తుంది) 14 వ క్యారట్ బంగారుపూత పూయబడిన పాళీతోసహా ఒక ఫౌంటనుకలం, ఒక అందమైన ఇమిటేషను ముత్యాలహారము, ఒక బంగారుపూత పూయబడిన వుంగరము (దానిమీద కొనువారిపేరు చెక్కబడి వుంటుంది) 500 అడుగుల దూరం వెలుతురిచ్చే ఒక టార్చిలైట్, ఇనాముగా పంపబడును. ప్యాకింగు, పోస్టేజి ఖర్చులు రూ. 0-14-0 ప్రత్యేకము. కలయువారు ఈక్రింది చిరునామాకు వ్రాయవలయును.

**EASTERN TRADING COY.**
**Post Box No. 12204 : Hatkhola, Calcutta.**